

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,17 జులై 2025

8 పేజీలు




## అనారోగ్యంతో బాధపడుతున్న కోణాల అంబేద్కర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఇటీవల అనారోగ్యానికి గురై రాజమండ్రి పల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రావులపాలెం గ్రామస్తులు, ప్రముఖ అంబేద్కర్ వాది, దళిత జాతి హక్కుల కోసం నిత్యం పోరాడే కోణాల అంబేద్కర్‌ని రాజమండ్రి హాస్పిటల్‌కి వెళ్లికొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు

- తరువాయి 2లో..

## కూటమి పాలనలో ప్రజలు సుభిక్షం

**- శాసన సభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉన్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 46 డివిజన్, సాయంత్రం 30వ డివిజన్ నందు పర్యటించారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని,ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలే తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, పిన్నమరెడ్డి బుజ్జి, ఆమన్ జైన్, దంగేటి సతీష్, పంది లక్ష్మి, కొండపాణి సాయి భరత్, వెత్స మురళి, తోట శ్రీనివాసరావు, పాబోలు పున్నయ్య, చిన్న గంధం సురేష్,గోకవాడ రామకృష్ణ, కోరుపూడి



సుబ్రహ్మణ్యం, తలారి వెంకటలక్ష్మి,అద్దేపల్లి గంగరాజు, కొల్లి అపరంజి, పెద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, మనోరమ, కానమూరు వైకుంఠరావు, వంకా కృష్ణ, కొండ, వేణు,సతీష్ రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ తల్లికి వందనం లబ్ధి చేకూర్చాలి

**-జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం ఆర్థిక లబ్ధిని పొందే విధంగా భూ యాజమాన్యాల (జాయింట్ ఎల్‌పిఎం) భూముల ను విభజిస్తూ ఆ యొక్క పదక లబ్ధిని అర్హులందరికీ చేకూర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి సర్వే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ మరియు భూ పరిపాలన కమిషనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డిలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాయింట్ ఎల్పీఎంలు విభజన అందరికీ ఇండ్లు, రి వెరిఫికేషన్ ఆఫ్ అవుట్ సైడ్ అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఎస్సీ ఎస్టీ గ్రామాలు బరియల్ గ్రౌండ్‌కు స్థల సేకరణ రీసర్వేఅంశాల పురోగతిపై వారాంతపు సమీక్ష జిల్లా జాయింట్ కలెక్టర్లతో జిల్లాల వారీగా నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం



జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ గ్రామాలలో బరియల్ గ్రౌండ్ విస్తీర్ణాలను ఆరా తీసి ఎంత విస్తీర్ణం మేర ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. అర్హు లందరికీ ఇళ్లకు సంబంధించి లేఔట్లలోని ఇప్పటివరకు లబ్ధిదారులకు పంపిణీచేయని కాళీ జాగాలను గుర్తించి వాటిని అర్హుల అభీష్టానికి అనుగుణంగా పంపిణీ చేయాలన్నారు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం పథకాల ఆర్థికలబ్ధిని అర్హులందరికీ చేకూర్చే దిశగా భూ సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించిఅర్హులకు న్యాయం చేకూర్చాల న్నారు. జాయింట్ ఎల్పిఎం ఆన్లైన్ ప్రక్రియ రీ సర్వే పైలట్ గ్రామాలు పురోగతి రెండవ దశ గ్రామాల పురోగతి 13నోటిఫికేషన్లు జారీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా ఆశించిన పురోగతిని తీసుకుని రావాలని ఆదేశించారు. జిల్లాలో హైలెట్ ప్రాజెక్టులో 17 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని ఈ ప్రక్రియకు సంబంధించి డిఎల్ఆర్ 13 నోటిఫికేషన్ జారీ,ఆర్ఎల్ఆర్ జారీ ,ఆన్లైన్ ప్రక్రియ 50% మాత్రమే పూర్తయిందని మిగిలిన 50 శాతాన్ని ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. అదేవిధంగా

- తరువాయి 2లో..

## గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది

**-పట్టణాభివృద్ధి,మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** గతవైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలను పూర్తిగా చిన్నాభిన్నమైందని, రాష్ట్ర పట్టణాభి వృద్ధి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్ వివిఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో స్థానిక 10వ వార్డు మిరపకాయల వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి నారాయణ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు వివిధ పథకాలను అందించారు. కరపత్రాలు పంపిణీచేసి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ప్రశాంతంగా ఉందని ప్రజలు అంటున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, అప్పులు ఊబిలో రాష్ట్రం కూరుకుపోయిందని విమర్శించారు. ఆ అప్పుల ప్రభావం

- తరువాయి 2లో..

## గత 5 ఏళ్లలో వైసిపి చేసింది శూన్యం

- మాజీ ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- రానున్న స్థానిక సంస్థలఎన్నికల్లో కూటమికే పట్టం
- టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** గత 5ఏళ్లలో వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ధ్వజ మెత్తారు. బుధవారంరాజవొమ్మంగి పార్టీ కార్యాలయం వద్ద



పార్టీ శ్రేణులతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. వైసిపి సొంత ఛానల్ సాక్షి టీవీలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి తప్పుడు ఆరోపణలుచేయడం వల్ల ఈరోజు టిడిపి కుటుంబ సభ్యులతో కలిసిసమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దిరాజు అన్నారు. 2014 నుండి 2019 వరకు టిడిపిలో ఇచ్చిన రహదారులు, సంక్షేమం ఒంటి వాటిని వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసి నియోజక వర్గంలో నిరంతరం అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే శిరీష దేవి, ఆమె భర్త విజయ్ భాస్కర్‌పై విమర్శల్ గుప్పించడం మీకు సిగ్గుగా లేదా ! ధనలక్ష్మి ఒక్కసారి ఆత్మ వంచన చేసుకుంటే బాగుంటుంది అన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పేదవాడికిమూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ప్రతి నియోజకవర్గానికి అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అలానే ఆగస్టు 15నుండి మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ,అనంతరం ఆడబిడ్డ

- తరువాయి 2లో..

# ప్రజా సైన్స్ ఉద్యమంలో కీలకపాత్రదారి, ఆదర్శ ప్రజాప్రతినిధి, సిపిఎం నేత కామ్రేడ్ గోళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడు



**- సుందరయ్య భవన్‌లో ఘన నివాళి**

**- నివాళులు అర్పించిన మాజీ ఎంపీ డా.మిడియం బాబూరావు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే ప్రజా సైన్స్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గోళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడు అని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు కొనియాడారు.

జూలై 14 వ తేదీన మరణించిన గోళ్ళమూడి నాగేశ్వరరావుకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించే కార్యక్రమం బుధవారం ఉదయం సుందరయ్య భవన్ లో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డా. మిడియం బాబూరావు, కరణం ప్రసాదరావు, దువ్వ శేషబాబ్జీ, జి. బేబి రాణి తదితరులు గోళ్ళమూడి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. మిడియం బాబూరావు మాట్లాడుతూ గోళ్ళమూడి నాగేశ్వరరావు ఉపాధ్యాయుడుగా యుటిఎఫ్ ఉద్యమంలో పనిచేస్తూనే తన సేవలను మరింత విస్తృత పరచడానికి ప్రజా సైన్స్ ఉద్యమాన్ని ఎంచుకుని ఒక దశలో అవిశ్రాంతంగా పనిచేసారని కొనియాడారు. 1991లో అక్షర గోదావరి ఉద్యమంలో ఆచారి మాస్టారుతో కలిసి ఆయన చేసిన కృషి, అక్షర కళాయాత్ర జిల్లా కో ఆర్డినేటర్‌గా నిర్వహించిన బాధ్యత మరువలేమన్నారు. రిటైర్ అయిన తరువాత కాకినాడ నగర పాలక సంస్థలో సిపిఎం కార్పొరేటర్‌గా ప్రజాసేవలో మన్ననలు పొందారన్నారు. కరణం ప్రసాదరావు, దువ్వ శేషబాబ్జీ, జి. బేబి రాణి, మల్లిఖార్జునరావు, సురేంద్ర తదితరులు మాట్లాడుతూ నాగేశ్వరరావు మాస్టారు మానవ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నిరంతర అధ్యయనంతో అభ్యుదయ మార్గంలో పయనిస్తూ సిద్ధాంతం విషయంలో రాజీ లేకుండా నడిచారని తెలిపారు. కార్పొరేటర్‌గా నిజాయితీ పని చేసారన్నారు. సామర్లకోటలో ప్రజా సంఘాల భవన నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు తనవంతు పాత్ర పోషించారన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా ఎనలేని కృషి చేసారన్నారు. గోళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడు అని, ఆయన ఆశయ సాధనకు నేటి తరం కృషి చేయాలన్నారు. సభకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా సీనియర్ నేత కె. సత్తిరాజు వందన సమర్పణ చేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రూరల్ కమిటీ సభ్యులు అజయ్ కుమార్, రామకృష్ణ లతో పాటు కె.వీరబాబు, మేడిశెట్టి వెంకట రమణ, జి. అప్పారెడ్డి, కర్రి నాగేశ్వరరావు, జి. తాతారావు, వి. నవీన్, యు. సత్యనారాయణ, టి.రాణి, అనపర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న క్షేత్రంలో సౌకర్యాల కల్పనకు కృషి



**- క్యూలైన్లు, లడ్డు కౌంటర్లు,మెడికల్ క్యాంపులు పెంపు**

**- అన్నదాన భవన నిర్మాణానికి విరాళం**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను తీసుకుంటున్నట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. క్యూలైన్లు పెంచడంతో పాటు ప్రవేశ ద్వారాల వద్ద వెడల్పాటి మార్గాలను ఏర్పాటు చేయుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న లడ్డు కౌంటర్లు అదనంగా మరికొన్ని కౌంటర్లను పెంచనున్నారు. మెడికల్ క్యాంపులను సైతం అధిక సంఖ్యలో వచ్చే భక్తుల కొరకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఏర్పాట్లను కూటమి నాయకులు కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు తాసిల్దార్ రాజేశ్వరరావు, పరిశీలించారు. అన్నదాన భవన నిర్మాణానికి ఆకివీడు కు చెందిన కొల్లి వెంకటేశ్వరబాబు వెంకట లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ 50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించి స్వామివారి చిత్రపటం అందించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కోణాల అంబేద్కర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు

మొదటిపేజి తరువాయి

పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్యూటీ డాక్టరుతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. అంబేద్కర్‌తో మాట్లాడుతూ త్వరగా కోలుకుని వచ్చి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఎమ్మెల్యేతో పాటు ఆలమూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు, చీకరమిల్లి లోవరాజు, ఆత్రేయపురం మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పాలింగి రవిచంద్ర, సాక బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం

**- టోర్నీ విజేతలకు ట్రోఫీ, రూ.50వేలు బహుమతి**

**- యువనాయకులు బండారు సంజీవ్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ధైర్యంతో పాటు శారీరక దారుఢ్యాన్ని అందిస్తాయని యువ నాయకులు బండారు



సంజీవ్ అన్నారు. బుధవారం ఆత్రేయపురం మండలం ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు సంజీవ్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య దశలోనే విద్యుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్‌ల ద్వారా క్రీడాకారులు రాణించి ప్రతిభను చూపించే అవకాశం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బండారు సంజీవ్ చేతుల మీదుగా విజేతలకు 50 వేలు నగదు బహుమతితో పాటు సీల్డ్ బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు కూటమి నాయకులు మెర్ల నాగేశ్వరరావు మద్దూరి సుబ్బారావు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

## అర్హులందరికీ తల్లికి వందనం లబ్ధి చేకూర్చాలి

మొదటిపేజి తరువాయి

రెండో దశ జిల్లా వ్యాప్తంగా 29 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేపట్టడం జరిగిందన్నారు వీటికి కూడా అన్ని రకాల ఆన్లైన్ ప్రక్రియలు వీఆర్వో స్థాయి నుంచి నిర్వ హిస్తూ నిర్దేశిత గడువు నాటికి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రీ సర్వే సంబంధించి నూటికి నూరు శాతం నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ప్రజాభిప్రాయ పోర్టల్ ద్వారా ఎటువంటి అవినీతి ఆరోపణలు ఉత్పన్నం కాకుండా సిబ్బంది జవాబుదారితనంతో అంకిత భావంతో పనిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పీ శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లా సర్వేన్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచా లకులు కే ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గత 5 ఏళ్లలో వైసిపి చేసింది శూన్యం

మొదటిపేజి తరువాయి

నిధి తదితర పథకాలు అమలు చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారన్నారు. మీ ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తామని ఒకరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని మాప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగింది అని చిన్న చిన్న మిస్టేకులు ఉంటే ఎమ్మెల్యే శిరీష భాస్కర్ సరి చేసి పూర్తి స్థాయిలో తల్లికి వందనం ఇచ్చామన్నారు.అలానే సచివాలయ సిబ్బందికి పార్టీల కతీతం గా పారదర్శంగా కోరిన చోట బదిలీలు చేయడం జరిగింది అన్నారు. మీరు చేయలేని అమ్మిరేకుల రోడ్డు, లో దొడ్డి, కిందంగి రోడ్లు ఎమ్మెల్యే శిరీష భాస్కర్ సెనక్షన్ చేయించడం జరిగింది అన్నారు.అలానే మండలంలోని మూడు పీహెచ్సి లకు ఎమ్మెల్యే సొంత నిధులతో ఇన్వర్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అలానే ఇటీవల విలీన మండలాల్లో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే సొంత నిధులతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు అన్నారు. పేదవాడు చనిపోతే హాస్పిటల్ నుండి తీసుకు వెళ్లడానికి చంద్రబాబు నాయుడు మహాప్రస్థానం ఏర్పాటు చేస్తే నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిరీష భాస్కర్ పేద వాళ్ళ కోసం తన వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చి సేవలు అందిస్తున్నారు అన్నారు. ఇది కదా సంక్షేమం అభివృద్ధి! ప్రజల్లోకి వెళ్లి అడిగి తెలుసుకుంటే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కనబడుతుందని మీకు అధికారం పోయింది కదా అని పిచ్చి పేలాపన్లు చేయడం ఇకనైనా మానుకొండని పెద్దిరాజు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిని హెచ్చరించారు. రాజవొమ్మంగి,బడదనాంపల్లిలో దొడ్డి అలానే 11 మండలాల్లో మీ నాయకులు కాంట్రాక్ట్ అవతారం ఎత్తి మొదలు పెట్టిన సచివాలయం, రైతు భరోసాలు పూర్తి కాకుండానే ఉండిపోయాయని పెద్దిరాజు విమర్శించారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి వార్వ లేక ఎమ్మెల్యే ధనలక్ష్మి, వైసిపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్ట కరమణి రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 24 గంటలు లోపు నగదు జమ చేయడంకూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని మీ ప్రభుత్వంలో మొదలు పెట్టిన సచివాలయ, వెల్నట్, రైతు భరోసా భవన నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అ న్నట్లు ఉన్నాయని రంపచోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ్ రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముప్పన కేశవ్, గణజాల తాతారావు, పెదిరెడ్ల సత్తిబాబు, జట్టి మధు, అద్దేపల్లి చిన్నారావు , చెక్క లోవరాజు తదితరులు ఉన్నారు.

## గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర ప్రజల అందరి పైన పడిందని, ఖజానా ఖాళీ అయిందన్నారు.ఖాళీ అయిన ఖజానాను ముఖ్యమంత్రి చంద్రబాబు తనకున్న అనుభవంతో రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళ్ళుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నా మని, అందులో భాగంగా పెన్షన్లు పెంచడం జరిగిందని, 67 లక్షల విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా రూ.10వేల కోట్లు తల్లుల ఖాతాల్లో వేశామన్నారు.

మూడు ఉచితగ్యాస్ సిలెండర్లు అందజేస్తున్నామని, ఆగస్టు15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, గిరీష్ వర్మ, వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్, పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకెలో ఘనంగా ప్రారంభమైన ఓక్ ఉత్సవాలు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరంలో 1946లో ఏర్పాటైన గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీ జూలై 16, 2025కు కళాశాల 79సంవత్సరాలు పూర్తిచేసుకొని 80వ సంవత్సరంలోనికి అడుగుపెట్టిన సందర్భముగా నిర్వహిస్తున్న 'ఓక్' ఉత్సవాలు బుధవారం సాయంత్రం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి.'ఓక్' ఉత్సవాలు ఏడాది పాటు అనగా జూలై16,2025 నుండి జూలై15,2026 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సౌత్‌ఏషియన్ యూనివర్శిటీ,న్యూఢిల్లీ ప్రెసిడెంట్ ప్రొ.కె.కె.అగర్వాల్ విచ్చేయగా గౌరవ అతిథిగా యుజిసి, న్యూఢిల్లీ మాజీ ఛైర్మన్ ప్రొ.వేద్ ప్రకాశ్, ప్రత్యేక అతిథిగా పూర్వ విద్యార్థి ఐఐటిమద్రాస్ నుంచి సిఎస్‌ఇ ప్రొఫెసర్ డి.జానకిరామ్, బెంగుళూరు ఎక్స్‌ఐఎంఇ పరిశోధన విభాగం డీన్ ప్రొ.ఎన్‌ఎమ్‌కె.భట్టా విచ్చేయగా జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొ.కె.కె.అగర్వాల్ మాట్లాడుతూ దేశంలో 4వేల నుండి 5వేల వరకు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని, కానీ వాటిలో 100 కళాశాలలు కూడా చెప్పుకోదగినవి కావని, అన్ని కళాశాలలు ఐఐటి స్థాయి చేరలేవని, కానీ స్వయంప్రతిపత్తితో సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతూ పరిశోధనలకు పెద్దపీట వేయాలన్నారు. ఒక దేశం ప్రగతివైపు పయనించాలంటే సాంకేతికత వెన్నుముక అయ్యి ఉండాలని, ప్రస్తుతం బీటెక్ విద్య ఏఐతో ముడిపడి నూతన పుంతలు తొక్కుతున్నాయన్నారు. ఏ ఐఐటిలోనూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లేదని, కేవలం పుట్టగొడుగుల్లా వచ్చిన ప్రైవేట్ కళాశాలలు మాత్రమే విద్యార్థులను ఎక్కువ చేర్చుకునేందుకు ఐటి విభాగాన్ని ప్రారంభిస్తున్నాయన్నారు. మార్పు అన్ని రంగాలలోను అవసరమని, ఇంజనీరింగ్ విద్యలో ఇంకా పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలని, ప్రాపంచిక సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులకు మెరుగైన పద్ధతులలో శిక్షణనివ్వాలన్నారు. 'ఓక్' వేడుకలలో భాగంగా ఏడాది పాటి అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లు, చర్చాగోష్టులు, అతిథి ఉపన్యాసాలను నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేసి క్యాలెండర్‌ను విడుదల చేశారు.గౌరవ అతిథి ప్రొ. వేద్ ప్రకాశ్ మాట్లాడుతూ గత 50ఏళ్లలో 47యూనివర్శిటీలను కొలమానంగా తీసుకోగా మూడు విశ్వవిద్యాలయాలు మాత్రమే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యలో నూతన విద్యా విధానాన్ని ప్రారంభించుటకు విద్యార్థులకు అధిక సంఖ్యలో చేర్చుకోవాలన్నారు. రష్యా, చైనా దేశాల మాదిరిగా ప్రగతి సాధించాలంటే సైన్స్‌ను బోధించడంలో ముందడుగు వేయాలన్నారు.

ఒక సంఘం మెరుగుపడాలంటే విద్య ఎంతో అవసరమని, దీనిలో రాజకీయవేత్తల జోక్యం ఉండకూడదన్నారు. విద్యార్థుల యొక్క ఉన్నతే అంతిమ లక్ష్యంగా విద్యను బోధించాలని కోరారు.ప్రొఫెసర్ డి.జానకిరామ్ మాట్లాడుతూ ఆర్థికపరంగా భారతదేశం నాల్గవ స్థానంలో ఉందని, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా నూతన విద్యా విధానం-2020ను తీసుకురావడం జరిగిందన్నారు. స్వీయ అభ్యసనపై విద్యార్థులు పట్టు సాధించాలని, దేశంలో ఇంజనీరింగ్ పట్టభద్రులు నైపుణ్యాల కొరతతో కొట్టుమిట్టాడుతున్నారని, దీన్ని సరిదిద్దడానికి విద్యావేత్తలు తగు చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రొ.ఎన్.ఎం.కె.భట్టా మాట్లాడుతూ విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి కలిగేలా పాఠ్యాంశాలను రూపొందించాలని, విశ్వవిద్యాలయాలు పరిశోధనకై నిధులు సమకూర్చడానికి ప్రయత్నాలు చేయాలని కోరారు.ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌ఐఆర్‌ఎఫ్‌లో మెరుగైన ర్యాంకు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.విదేశీ విద్యార్థులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తామని, పరిశోధన, మౌలిక సదుపాయాలు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, స్మార్ట్ బోర్డులు, అధ్యాపకులు అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ ఆర్టికల్స్‌ను ప్రచురితం చేసేలా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.ఈనెల 17, 18 తేదీలలో 'రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఇన్ స్వర్ణాంధ్ర&వికసిత్ భారత్' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించను న్నారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్‌ప్రొ.ఆర్.శ్రీనివాసరావు, 'ఓక్'ఉత్సవ కమిటీ ఛైర్మన్ ప్రొ.పి.ఉదయ భాస్కర్,వైస్‌ఛైర్మన్ ప్రొ.ఎస్.శ్రీనివాస కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.కె.పద్మరాజు, డైరెక్టర్‌లు,మాజీ ఉప కులపతులు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోండి

### -ఉద్యానవన శాఖ అధికారి దివ్యశ్రీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రైతుల ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్ర రాష్ట్రాలు ప్రత్యేకమైన పథకాల ద్వారా రైతులకు రాయితీలు అందజేస్తున్నామని ఏలేశ్వరం మండల కె దివ్యశ్రీ వెల్లడించారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులకు అందించిన సమాచారం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఆర్థిక పరిపుష్ఠ కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పాము రైతులను సాగు చేసే విధంగా ప్రోత్సహించేందుకు ఒక హెక్టారుకు 143 మొక్కలు అవసరం అవుతాయని ఈ మొక్కల ఒక్కొక్క దానికి 193 రూపాయలు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వమే అందిస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ ఫలదీకరణ చెందడానికి నాలుగు సంవత్సరాలు కాలవ్యాధి ఉంటుందని ఈ మధ్య కాలంలో మొక్కకి మొక్కకి మధ్య అంతర పంటలు వేసుకునే విధంగా సూచించడం జరుగుతుందన్నారు. ఆల్ఫామ్ తోటలో మొక్కల మధ్య మొక్కజొన్న మినుములు బొప్పాయి అరటి కూరగాయలు వంటి అంతర్ పంటలు పండించుకోవచ్చు అన్నారు. దీనికిగాను ప్రతి రైతుకు హెక్టారుకు 5250 ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలకు ఏక మొత్తంలో 21000 రాయితీ అందజేస్తామన్నారు. అలాగే అంతర్ పంటలతో పాటు ఎరువులకి, పురుగుల మందులకు గాను 21000అందజేస్తామన్నారు. అలాగే కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా కొబ్బరి వేసుకునే రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి రాయితీ లభిస్తుంది అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం ద్వారా పండ్ల తోటలకు మామిడికి 50000, జీడిమామిడి కి 30000, బొప్పాయి కి 3000, జానకి 80000, నెమ్మా టి సి కల్చర్ డ్రాగన్ ఫ్రూట్ పూల తోటలు బంతి గులాబీ చామంతి లిల్లీ మల్లి వంటి వాటికి 20 వేల రూపాయలు రాయితీ పొందొచ్చు అన్నారు. కొబ్బరి లేదా ఆయిల్ ఫామ్ తోటల్లో కోకో అంతర్పంటగా సాగు చేసుకుంటే హెక్టారుకు 30000 రాయితీ పొందవచ్చు అన్నారు. కూరగాయలు పండించే రైతులు హైబ్రిడ్ కూరగాయలు విత్తనం 3000 రూపాయలు పెంపకం నిమిత్తం 24 వేల రూపాయలు రాయితీగా పొందచ్చన్నారు. అలాగే తీగజాతి వాటికి పందిల్లు ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయల వరకు రాయితీ పొందొచ్చు అన్నారు. చిన్నా సన్నగా రైతులకు ఎస్సీ ఎస్టీకి చెందిన వారికి ఐదు ఎకరాల్లోపు నూరు శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, ఐదు ఎకరాల నుండి 10 ఎకరాల రైతులకు 70 శాతం రాయితీ ఆ పైనున్న రైతులకు 50 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నారు. స్ప్రింకర్లు అన్ని వర్గాల వారికి 50 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని ఉద్యానవన శాఖ అధికారి దివ్యశ్రీ వెల్లడించారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనిచేసే వేళలో తమని నేరుగా సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

## మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్యవర్తిత్వంతో గౌరవప్రదంగా కేసులను పరిష్కరించుకోవచ్చని 3 వ అడిషనల్ జిల్లా జడ్జి జస్టీస్ కె.మోతిలాల్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు,రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కాకినాడ న్యాయ సేవాధికారి సంస్థ, కోర్టు కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జాతీయ మధ్యవర్తిత్వంతో రాజీ పడదగ్గ కేసుల అవగాహన ర్యాలీని జిల్లా జడ్జి ప్రారంభించారు. కోర్టు కాంప్లెక్స్ నుంచి జిజిహెచ్ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు వన్ కే రన్ తో పాటు, న్యాయవాదులు, పోలీసులు, పారాలీగల్ వలంటీర్లు చేపట్టి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు. కాకినాడ మూడోదనపు జిల్లా జడ్జి ఆనంది, ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ భీరా శ్రీనివాస్, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ విజయబాబు, మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కే మోతిలాల్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కాకినాడ ఎస్పి బిందు మాధవ్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి దర్శనార్థం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు .అనంతరం శ్రీ స్వామివారి వ్రతం ఆచరించి అనంతరం శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు ఎస్పి బిందు మాధవ్ కు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

## కాకినాడలో హాకీ కోసం కేంద్ర క్రీడా ప్రతిభా కేంద్రం ఏర్పాటుకు సానా సతీష్ బాబు ప్రత్యేక కృషి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి డా.మన్సుఖ్ మాండవియాను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మరియు ఇతర పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ప్రత్యేకంగా కాకినాడలో హాకీకి ప్రత్యేక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కేంద్ర మంత్రిని ఈ ప్రతిపాదనను ఆమోదించమని అధికారికంగా విజ్ఞప్తి చేశారు. కాకినాడ డిఎస్‌సి గ్రౌండ్స్ లో ఈ సీవోఈ ఏర్పాటు చేస్తే కాకినాడ నగరం జాతీయ క్రీడా పటములో స్థానం సంపాదించ నుండగా, రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి మౌలిక వసతులు అందుబాటు లోకి వస్తాయని అని సానా సతీష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు.

# ఏజెన్సీలో ఆదివాసులు ప్రాణాలతో చెలగాటమా?



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు రోగులు వెళ్తే ప్రాణాలు ఉంటాయో పోతాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విమర్శించారు. ఆదివాసి మహిళ పార్వతి మృతి చెందిన ఘటన ను గోప్యంగా ఉంచిన వైద్య సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సంఘటనపై తక్షణ చర్యలు తీసుకోకుంటే జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్‌కు, జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక చేస్తోందన్నారు.వై రామవరం మండలానికి చెందిన ఆదివాసి గర్భిణీ మహిళ కాకూరి పార్వతి రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన విషయాన్ని వైద్యులు ఎందుకు గోప్యంగా ఉంచారో తెలియచేయాలని శ్రీను డిమాండ్ చేశారు. 13 రోజులు పాటు ఆసుపత్రిలో ఉంచుకున్న వైద్యులు పేషంట్ ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలియదా? అని ప్రశ్నించారు. సాధారణ ప్రసవం చెందిన పార్వతి మృతిచెందటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆదివాసులకు నాణ్యమైన వైద్యం అందని ద్రాక్షగా ఉందని దీనికి ముఖ్య కారణం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులేనని ఆయన విమర్శించారు.

ఏజెన్సీలో ఆదివాసీల ప్రాణాలు గాలిలో దీపంలా ఉంటున్నాయని, ఏదైనా రోగం వస్తే ఆసుపత్రికి వెళ్తే ప్రాణాలు పోయటమేమో గాని వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు పోవడం మాత్రం గ్యారెంటీ అని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి సంఘటన జరిగిన తర్వాత వైద్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆదివాసి మహిళ మృతి చెందిన ఐదు రోజుల తర్వాత విషయం బయటకు వచ్చిందంటే వైద్యుల నిర్లక్ష్యం ఎంతుందో అర్థమవుతుందని, వైద్యులు తప్పిదం ఉంది కాబట్టే మృతి చెందిన విషయాన్ని దాచి పెట్టారన్నారు. ఉన్నతాధికారులు చూసి చూడనట్టు ఉండటం వలన వైద్యశాలలో వైద్యులకు వరంగా మారిందని, గతంలోను ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయని, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడల్లా ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా విచారణ జరిపి బాధ్యులను శిక్షించకుండా వదిలేయడం వల్లనే ఏజెన్సీలో ఆదివాసులకు సరైన వైద్యం అందక ఆస్పత్రిలో సరైన పరిరక్షణ లేక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. స్థానిక ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్, డీఎం అండ్ హెచ్ ఓ మాటలకే తప్ప ఎక్కడా వైద్యులు నిర్లక్ష్యం పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఆదివాసి ప్రాణాలు అంటే వైద్యులకు అధికారులకు లెక్కలేదని మండిపడ్డారు.

ఐటీడీఏ అధికారులు, సంబంధిత వైద్యశాఖ అధికారులు ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి ఆదివాసి మహిళా మృతికి కారుకులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే వైద్యులపై మాత్రమే కాకుండా ఉన్నత అధికారులుపైన జాతీయ మానవ హక్కుల కమిషన్ కు, జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని , వారి నిర్లక్ష్యం కారణంగానే ఒక నిండు ప్రాణం బలైందని, దీన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ తేలిగ్గా వదిలిపెట్టదని, బాధ్యులకు శిక్ష పడే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇకనుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఏ ఆసుపత్రిలోనైనా ఏదైనా కారణం చేత అడ్మిట్ అయిన పేషంట్ మృతి చెందితే తక్షణమే కారణాలతో సహా మీడియాకు తెలియజేసే విధంగా సంబంధిత అధికారులు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలోనే కాదని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని ప్రాథమిక, ఏరియా ఆసుపత్రులలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం, దురుసుతనం బాగా ఉందని అనేక మార్లు ఆదివాసీలు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. మృతి చెందిన పార్వతి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు.

# రీ ఎసెస్‌మెంట్ సర్వేలో 57 భవనాల గుర్తింపు




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలంలో రీ ఎసెస్‌మెంట్ సర్వేలో భాగంగా 57భవనాలు గుర్తించినట్లు ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు.దీనిలో భాగంగా ఇఓ&పిఆర్‌డి జి.వి.శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి, రీఎసెస్‌మెంట్ సర్వేను నిర్వహిస్తున్నారు.ఇఓ&పిఆర్‌డి జి.వి.శేఖర్‌రెడ్డి తెలుపుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపిడిఓ శ్రీలలిత సూచనల మేరకు రీఎసెస్‌మెంట్ సర్వే త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం మండలంలో రీ ఎసెస్‌మెంట్ సర్వే ఆయన పరిశీలించి, టీమ్ సభ్యులకు పలు సూచనలు చేశారు.

# ప్రతీ గర్భిణీ స్త్రీకి హెచ్ఐవి పరీక్ష తప్పనిసరి




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో భాగంగా బుధవారం జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టి.బి కార్యాలయములో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ సిబ్బంది మరియు స్వచ్చంద సంస్థలతోనెలవారి సమీక్షసమావేశము నిర్వచిం చడము జరిగినది.ఈ సమావేశములో డా.పీ.అకినీడు ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ మరియు నోడల్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంత పాల్గొన్నారు.ఈ సందర్బంగా డా.పీ. అకినీడు ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీకి మొదటి మూడు నెలలలోనే హెచ్.ఐ.వి మరియు సిఫిలిస్ పరీక్షలు నిర్వహించాలని 100% లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కు పుట్టబోయే పిల్లలకు ఒక్కరికి కూడా వ్యాధిసోకకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అంతే కాకుండా ప్రతీ హెచ్. ఐ. ఐ/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడు క్రమము తప్పకుండా మందులు వాడెలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రతీ ఒక్కరికీ హెపిటైటిస్ బి & సి పరీక్షలు మరియు వ్యాక్సిన్ అందించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా. ఎన్. వసుందర, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టి.బి అధికారి, డా. పి. రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సమన్వయ కర్త, పీ. బాలాజీ,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, శ్రీమతి. నజియా హాసన్, జాతీయ టెక్నికల్ ఎక్స్పర్ట్, ఏ.హరినాధరావు,జిల్లా సూపెర్వైసోర్, డా. కిరణ్,వైద్యాధికారి, ఏఆర్‌టి కేంద్ర సిబ్బంది, ఐ.సి.టి.సి/ డి.ఎస్.ఆర్.సి కౌన్సెలర్స్,స్వచ్చంద సంస్థల ప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఏఐ అప్రిసియేషన్ డే



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధ అభినందన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఏఐ విస్టా 2025 కృత్రిమ మేధ వేడుక జరిగింది. ఈ సదస్సు యువ మనస్సులను, టెక్ ఔత్సాహికులను మరియు నైపుణ్యవంతులను ను ఒకచోట చేర్చి కృత్రిమ మేధస్సు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పురోగతిని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ సుమలత మాట్లాడుతూ ఈ విధమైన సదస్సులు భావ వినిమయానికి ఉపయోగపడతాయని అన్నారు.ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఎఐలో విద్యార్థులు పూర్తి నైపుణ్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్విజ్, క్వాంటం కంప్యూటింగ్‌లో అత్యాధునిక పరిణామాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ఏఐ టెక్నాలజీలలో తాజాపోకడలు మరియు ఆవిష్కరణలను ప్రదర్శించే పోస్టర్ ప్రజెంటేషన్ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఏఐ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఐటీ మేనేజర్ ఆర్ కార్తీక్, ఏఐ డీన్ సిద్ధార్థ రెడ్డి,కంప్యూటర్ సైన్స్ విభాగాతిపతి వీఎస్ఎన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యాపక పోస్టుల భర్తీకి ఆహ్వానం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ మరియు మ్యాథ్స్ పోస్టులను అతిథి అధ్యాపకుల ద్వారా భర్తీ చేయాలని ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసరావు బుధవారం పేర్కొన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50 శాతం మార్కులు కలిగి, టీచింగ్ అనుభవం ఉండి, పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ లు, జూనియర్ లెక్చరర్లు, స్కూల్ అసిస్టెంట్లు, ప్రొఫెసర్లు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైన వారు లేనిచో నిరుద్యోగ అభ్యర్థులచే అతిధి అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

ఇతర వివరాలకు రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేసారు.

## పెరవలి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే.వెంకటేశ్వరరావు పెరవలి మండలంలోని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జూలై 16వ తేదీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు.అన్ని ప్రోగ్రామ్స్ రివ్యూ లో టార్గెట్ గణాంకాలు పరిశీలించిసంతృప్తి వ్యక్తపరచడమైనది. ఈ సమయంలో ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలు నిమిత్తము వచ్చిన రోగుల నుండి కూడా సంతృప్తికర సమాచారము రావటంతో తూర్పుగోదావరి జిల్లా వైద్య అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు సంతృప్తి వ్యక్తం చేశారు అని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు.

# గిరిజనులకు ఉపయోగపడేలా జీవో 3పై చర్యలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3పై గిరిజనులకు ఉపయోగపడే విధంగా ముందుకు తీసుకువెళ్లే సంకల్పంతో ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ యస్. భార్గవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు సంబంధించిన జీవో నెంబర్ 3పై గిరిజనుల అభిప్రాయాలను సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయ సంఘాలు, న్యాయవాదులు, గిరిజన ప్రతినిధులతో గిరిజనులకు సంబంధించిన జీవో నెంబర్ 3పైఅభిప్రాయాలు స్వీకరించి, సూచనలు, సలహాలు వర్క్ షాప్ ద్వారా గిరిజన సంఘాలకు తెలియజేసే విధంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, రాష్ట్ర న్యాయసలహాల అడ్వైజర్‌పల్లా త్రినాధరావు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి మాట్లాడుతూ ఉమ్మడి ఏపి రాష్ట్రంలో గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టులో రద్దు చేసినందున గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయుల సంఘాలు, న్యాయవాదులు ద్వారా అనేక ఉద్యమాలు చేసి, జీవో నెంబర్ 3 తిరిగి పునరుద్ధరణ చేయాలని దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. దీనిపై స్పందించి గిరిజన ప్రాంతంలోని ఐటీడీఏలు పరిధిలోని గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయసంఘాలు, న్యాయవాదులతో జీవో నెంబర్ 3పై వర్క్ షాప్ ఏర్పాటు చేసామన్నారు. అదేవిధంగా ఒక ప్రొఫార్మాలో అభిప్రాయాలు స్వీకరించే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వీకరించిన అభిప్రాయాలను ముఖ్యమైనవి తీసుకొని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శితో జీవో నెంబర్ 3 రద్దుపై చర్చించి, గిరిజనులకు ఉపయోగపడే విధంగా సుప్రీంకోర్టుకు ఏ మెటీరియల్ సమర్పించాలో చర్చించడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జీవో నెంబర్ 3 ప్రకారం గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు 4,626 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 పై గిరిజనులకు ఉపయోగపడే విధంగా ముందుకు తీసుకువెళ్లే సంకల్పంతో ఉందన్నారు. వంద శాతం గిరిజనుల అభిప్రాయాలు, ప్రభుత్వం దగ్గర ఉన్న మెటీరియల్ ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 3వచ్చి సుమారు 20 సంవత్సరాలు కావస్తుందన్నారు. జీవో నెంబర్ 3తిరిగి పునరుద్ధరణ కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జీవో నెంబర్ 3 గిరిజనుల అభిప్రాయాల స్వీకరణ వర్క్ షాప్ పార్టీలకు, గిరిజన సంఘాలకు, ఉపాధ్యాయ సంఘాలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనుల కోసం ఉమ్మడి రాష్ట్రంలో జీవో నెంబర్ 3 సుప్రీం కోర్టులో రద్దు కావడం వలన అనేకమంది గిరిజనులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఈవిషయం ఐటీడీఏ నుండి ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు.

# సారా రహిత మండలంగా నిడదవోలు



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా చేయుటకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "నవోదయం 2.0" కార్యక్రమంలో భాగంగా నిడదవోలు ప్రోహిబిష్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నిడదవోలు మండలం లో గతంలో నాటుసారాయి కేసులు నమోదు కాబడిన మునిపల్లి, కోరుమామిడి, మరియు తాడిమళ్ళ గ్రామాలను జ కేటగిరీ గ్రామాలుగా వర్గీకరించి గతంలో నాటుసారాయి కేసులలోని నిందితుల యొక్క ప్రస్తుత స్థితిగతులను గ్రామ స్థాయి కమిటీల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించడం మరియు గత నాలుగు నెలల కాలంలో పైన తెలిపిన గ్రామాలలో ఎటువంటి నాటుసారాయికి సంబంధించిన కేసులు నమోదు కాకపోవడం మరియు ప్రస్తుతం పైన తెలిపిన గ్రామాలలో ఉన్న సారాయి నిందితులు వారి జీవనభృతి కొరకు వేరే వృత్తుల్లో కి మారిపోవడం వలన సదరు గ్రామాలు నాటు సారాయి రహిత గ్రామాలుగా ప్రకటించి, నిడదవోలు మండలాన్ని నాటు సారాయి రహిత మండలంగా ప్రకటించడమైంది.

# బ్రాహ్మణ సంఘంచే ఎలైట్ రవి బృందంకి ఘన సన్మానం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో లయన్స్ ఎలైట్ క్లబ్బుకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కందాలం రవికుమార్ ను సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక చల్లా ఫంక్షన్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి కందాల క్యాటరింగ్ అధినేత అధ్యక్షుడు రవి, ఇన్నోవా హాస్పిటల్స్ ప్రతినిధి కార్యదర్శి ఆదిత్య, పిఆర్ఎం హాస్పిటల్స్ అధినేత కోశాధికారి నేదునూరి అనంత రామలింగేశ్వర శర్మ ,లను సంఘ సభ్యులు శాలువాతో సత్కరించి పుష్ప కుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పసుమర్తి మాట్లాడుతూ లయ నిజములో మరిన్ని పదవులను అలంకరించి మంచి పేరు తీసుకురావాలన్న ఆకాంక్షలు వ్యక్తం చేశారు.

అధ్యక్షులు రవిని సన్మానించుకోవడం సంఘానికి ఒకఅలంకరణగా ఆయన కొనియాడుతూ ఎన్నో విజయాలను అందుకోవాలని మరియు సమాజ సేవకు పునరంకి తమవ్వాల్సిందిగా కోరారు. లయన్స్ ఎలైట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలను తీసుకువచ్చారని అందుకు క్లబ్ వ్యవస్థాపకులు ముంజులూరి విశ్వేశ్వర రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘ ముఖ్యసలహాదారులు నాగమహాశయ, పూజ్యం నాగేంద్ర శర్మ ,గౌరవ అధ్యక్షులు తనికెళ్ళ రాంబాబు, దివి శ్రీనివాసచార్యులు ,ఆకెళ్ళ ప్రసాద్, ఇంద్రగంటి మాస్టర్, గరిమెళ్ళ శర్మ,, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ , కార్యవర్గ సభ్యులు విష్ణుభట్ల సత్యనారాయణ, ధూళిపాల ప్రసాద్, ఓలేటి ఆంజనేయులు,కొంపెల్ల వెంకట సుబ్బారావు,వి.రాజేశ్వరరావు, చలపతి,ఏచూరిశాస్త్రి,పి రామకృష్ణ ,ఎన్ విఆర్ మూర్తి ,చల్ల శ్రీనివాస్ నిరంజన్, డాక్టర్ వేదుల శిరీష మండలీక వెంకట శాస్త్రి, బులుసు కిషోర్ కుమార్ ,సాగర్, రంగాభట్ల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# ఆగష్టు 4న తైలాభిషేక పండుగ



**– బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్**

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక బైబిల్ మిషన్ స్వర్ణ దేవాలయం స్వస్థతశాల నందు ఆగష్టు 4 సోమవారం ఉదయం 6 గంటల నుండి తైలాభిషేక పండుగ నిర్వహించబడునని బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్, శ్రీమతి జి.జ్యోతిపుష్ప,పాస్టర్ జి.జాన్‌మోజెస్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈకార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. అనంతరం ప్రేమ విందు కలదు.

# కానూరు పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కే. వెంకటేశ్వర రావు వారి టీముతో జూలై 16వ తేదీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రజలకు అందించే సేవలను గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి చెందినారు. మరియు ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహ పూర్వక బదులు ఇవ్వాలని వారిపట్ల ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని తెలియజేసినారు. డాక్టర్స్,సిబ్బంది పనితీరు బాగుందని సంతృప్తి చెంది ఆసుపత్రి డాక్టర్స్ సిబ్బందిని అభినందించారు ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అన్ని కార్యక్రమాలను రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చు వారితో స్నేహపూర్వకంగా మెలగాలని వారి అందరికి ఐవిఆర్ ఎస్ గురించి వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కే. హేమరాజు, డాక్టర్ పి. తేజ శ్రీ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలి- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని బిఎల్‌ఓలకు బుధవారం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో 3వ రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు క్రమశిక్షణతో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని, ఓటర్ల లిస్టు సంస్కరణపై బిఎల్‌ఓల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ, మరియు వలస ఓటర్ల సమాచారం, అప్‌డేట్ విధానాలపై బిఎల్‌ఓలు అవగాహన కలిగి ఉండాలని, ఆయన సూచించారు. నియోజకవర్గ పరిధిలోని 101 నుండి 150 పోలింగ్ కేంద్రాలలో పనిచేస్తున్న బూత్‌స్థాయి అధికారులకు ఓటర్ల లిస్టు సంస్కరణలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, డిప్యూటి తహశీల్దార్ టి.కాంతారావు, నియోజకవర్గంలోని బిఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన బిఎల్‌ఓలకు ధృవపత్రాలు అందజేశారు.

## 50వేల రూపాయలు విలువ గల కూలింగ్ వాటర్ ఫిల్టర్ బహుకరించిన నెక్కంటి సి ఫుడ్స్





జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాట్రావులపల్లి గ్రామంలోని హైస్కూల్ దగ్గరలో అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రానికి నెక్కంటి సీ ఫుడ్ సంస్థ కూలింగ్ వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. పాఠశాల విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు నెక్కంటి సంస్థ అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపిచంద్ దృష్టికి తీసుకెళ్లగా రూ 50 వేల రూపాయల విలువగల కూలింగ్ వాటర్ ఫిల్టర్ మిషన్ను అందించడం సంతోషకరమని గ్రామ నాయకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం కూలింగ్ వాటర్ ఫిల్టర్ను గ్రామపంచాయతీ కార్యదర్శి ఏలూరి గణేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామానికి నెక్కంటి సి ఫుడ్ అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపీచంద్ గారు ఎన్నో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కూలింగ్ ఫిల్టర్ వాటర్ మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ యొక్క కూలింగ్ వాటర్ దగ్గరలోని హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో పాటు పొలాలకు వెళ్లే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఆక్సిజన్ లేక పేషెంట్లు ఇబ్బంది పడుతుంటే వారు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే రెండు లక్షల రూపాయలు పెట్టి ప్రభుత్వాసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాట్రావులపల్లి పిహెచ్సికి పేషెంట్స్ వేచి ఉండడానికి హాల్ లేదని నెక్కంటి వారి దృష్టికి తీసుకువెళ్ల వెంటనే 20 లక్షల రూపాయలు పెట్టి ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కూర్చునేందుకు అధునాతనంగా నిర్మాణం చేపట్టి, అందులో పూర్తి స్థాయిలో ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి,అవసరమైన వారికి సస్త్ర చికిత్సలు నిర్వహించి, కళ్ళజోడులో నెక్కంటి సీ ఫుడ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కాట్రావులపల్లి గ్రామంలోని ప్రభుత్వాసుపత్రిలో ఎక్రే మిషన్ లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మా ప్రభుత్వ ఆసుపత్రికి డిజిటల్ ఎక్సరే మిషన్ కావాలని నెక్కంటి సి ఫుడ్స్ అడ్మిన్ గోపీచంద్ గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి విజయదశమి రోజుకి ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంతటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు, యడ్లపల్లి రమేష్, చంద్రమౌళి పాపయ్య శాస్త్రి, నెక్కంటి రమేష్, వెన్నా వీరబాబు, దమరసింగు మధు, కోరుకొండ సూర్య సత్తిబాబు, మద్దూరి శ్రీను, సిరిపురపు వీరబాబు, కొండేటి మల్లేశ్వరరావు, పప్పు గణేష్, గరపాటి యేసురాజు, తమ్మన దత్తు, శివకోటి వెంకటరావు, తోట రాంబాబు, చంద్రమౌళి సత్య ప్రసాద్, పోలీనాటి ఎఱ్ఱాశాస్త్రి, పెంటపాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవికు వినితి పత్రాన్ని అందజేసినట్లు ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు బుధవారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో జీవో ఎంఎస్ నెంబర్, ఏజెన్సీ చట్టాలుపై బుధవారం వర్క్ షాప్ జరిగింది. ఈసందర్భంగా ఆది వాసీ సంఘాల నాయకులు నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగిందన్నారు.అనంతరం ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు ఆధ్వర్యం లో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భార్గవి కు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే ఏ.ఎన్.ఎం పోస్టులు భర్తీ చేయాలని వినతి పత్రం ఇచ్చామని తెల్లం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసురావు, కొవ్వాసు శ్రీనివాసరావు, కంగల శ్రీనివాస్, మడివి నెహ్రూ, కారం రామన్నదొర, మడకం వరప్రసాద్ దొర, చవలం శుభ కృష్ణ దొర, యాలగాడ నాగేశ్వరరావు, అడ్వకేట్స్ ఆత్రం నవీన్ కుమార్, మడివి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ మరియు చట్టాలపై అవగాహన





పిఠాపురం,మేజర్న్యూస్ : జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ మరియు పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సిహెచ్ కే.దుర్గాదేవి ఆధ్వర్యంలో పిఠాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ మరి యు పరిరక్షణ కమిటీ అధికారులకు బాలల పరిరక్షణ మరియు బాలల చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఠాపురం మండల అభివృద్ధి అధికారిణి కె. స్వప్న పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించవలసిన బాధ్యత వార్డు స్థాయి గ్రామస్థాయి కమిటీ అధికారులకు ఉందని, బాల్య వివాహాల గురించి విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వం నుండి పొందే అన్ని పథకాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి హెచ్. వెంకట్రావు మాట్లాడుతూ... బాలల స్నేహ పూరిత కమిటీలను ఏర్పాటు చేసి ప్రతీ నెల మొదటి శుక్రవారం మరియు 3వ శుక్రవారం గ్రామ స్థాయిలో సమావేశాలను సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయాలన్నారు. వార్డు అడ్మిన్, సెక్రటరీలు ఎవరు 18 సంవత్సరాలు నిండకుండా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇస్తే వారిపై చర్యలతో ఉద్యోగం పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ... బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, అలా చేసిన వారికి రూ. 1 లక్ష రూపాయలు జరిమానా మరియు 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించ బడునని మరియు పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తెలియజేశారు. గ్రామ, మండల స్థాయిల్లో బాల్య వివాహనిర్మూలనా అధికారులను నియమించడం జరిగినదని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే వారికీ తెలియ జేయాలని లేక 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి జాగరపు విజయ మాట్లాడుతూ... సమాజంలో పిల్లలులేని తల్లిదండ్రులు పిల్లలను దత్తత తీసుకోవాల నుకుంటే స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా నిర్వహించ బడుచున్న శిశు గృహ నందు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, పిఠాపురం మండలం కుమార పురం సర్పంచ్ నల్ల రాంబాబు, విరవ సర్పంచ్ నడిగట్ల చింతలరావు, ఎల్ ఎన్ పురం సర్పంచ్ పడాల ఏడుకొండలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, పి. రాజేశ్వరి, కె.ఎస్ అరుణశ్రీ , బి. ప్రభావతి డి సుజాత మరియు వి ఆర్ ఓలు, ఏ యన్ యమ్లు, వార్డు మహిళ సంరక్షణ కార్య దర్శులు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ సిబ్బంది, వివో ఏలు పాల్గొన్నారు.

## వెదజల్లు పద్ధతిలో సార్వా సాగు చేపట్టాలి

**- పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిణి పి.స్వాతి**



పిఠాపురం, మేజర్ న్యూస్ : రైతులు నారు వేసి ఊడ్చుటకు కొంత ఆలస్యం అవుతున్నందున వెదజల్లు పద్ధతిలో సార్వా సాగు చేపట్టాలని పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిని పి. స్వాతి సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం పిఠాపురం మండలం భోగాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ... పలు సూచనలు చేశారు. బీజామృతం లేదా సుడోమోనాస్తో విత్తన శుద్ధి చేయడం ద్వారా విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ళ అరికట్టవచ్చన్నారు. సార్వాలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. బీజామృతం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి వై వి గంగాధర్ మాట్లాడుతూ... రైతులకు వరిగట్ల మీద అంతర పంటలు వేయుటకు కందులు వంద శాతం సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని, మినుము పంటకు సంబంధించిన మినీ కిట్లు బిబిఎన్ - 8, ఎల్ బి జి-884 రకములు వంద శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగల రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, ఏఈఓ మూర్తి, విఏఏ వినోద్, చంద్రశేఖర్, గ్రామ రైతులు శివరామ కృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గంగరాజు, ఈశ్వరరావు, అప్పన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాలపై బైండోవర్ కేసులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పేరవరం పిరమిడ్ కేంద్రం నిర్మాణంలో భాగంగా నిర్వాహకులు రెండు వర్గాలుగా విడిపోయి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నందున ఇరు వర్గాలపై బుధవారం బైండ్ ఓవర్ కేసు నమోదు చేసినట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము తెలిపారు.

రెండు వర్గాలుగా విడిపోయి తమ ఆధీనంలోనే పనులు జరగాలంటూ ఒక వర్గం వారు మరో వర్గం వారిపై ఫిర్యాదులు చేశారు. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలపై బైండవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇరువర్గాల వారిని ఆర్డీవో కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు

### రంపచోడవరం నియోజకవర్గంలో 100% సుపరిపాలన కార్యక్రమం పూర్తి చేసిన తొలి పంచాయతీ పురుషోత్తపట్నం

**- వల్లభనేని చందు, విజ్జగిరి రవి తేజ**



ఎటపాక,మేజర్న్యూస్ : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామం 272,273బూత్లో గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్ అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 100% పూర్తిచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహి చిన 272 బూత్ 460 హౌస్ విజిట్స్ ఇంచార్జ్ పుట్టి వెంకట వాసుదేవరాయులుకి, 273 బూత్ 450 హౌస్ విజిట్స్ ఇంచార్జ్ నూతలపాటి నాగేశ్వరావుకి పార్టీ సీనియర్ యకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని ఎటపాక క్లస్టర్ ఇంచార్జి వల్లభనేని చందు,ఎటపాక కో క్లస్టర్ ఇంచార్జి విజ్జగిరి రవి తేజ అన్నారు.పురుషోత్త పట్నం గ్రామ పంచాయతీ నాయకుల పనితీరు అమోఘం అని, ఆ నాయకులు లాగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పట్టిన సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమని ఎటపాక మండలంలో వున్నా మిగిలిన గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు కూడా పూర్తి చేయాలనీ ఈ సందర్భంగా కోరారు.

## ఎమ్మెల్యే మిరియాలశిరీషదేవిపై మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోనేది లేదు

**– ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అధ్యక్షత మండల ముఖ్య నాయకుల సమావేశాని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సాక్షి మీడియా ఇంటర్వ్యూలో స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పై నిరాధారమైన అనుచిత వ్యాఖ్యలు ఎటపాక మండల కమిటీ ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి క్లస్టర్ ఇంచార్జి వల్లభనేని చందు మాట్లాడుతూ,రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే శిరీష దేవిపై నియోజకవర్గంలో రోజురోజుకీ పెరుగుతున్నటు వంటి ఆదరణ చూసి ఓర్వలేక ధనలక్ష్మి చరిత్రలో ఎమ్మెల్యేగా గెలవనని అర్థమయ్యే ఎలాగైనా స్థానిక ఎమ్మెల్యేపై లేనిపోని నిరాధారమైన ఆరోపణలు చేసి బురద జల్లాలని చూడటం ఇది సరైన పద్ధతి కాదని నియోజకవర్గ ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు స్థానిక ఎమ్మెల్యే శిరీషపై మరియు మఠం విజయభాస్కర్‌పై గతంనుంచి అవినీతి ఆరోపణలు ఉంటే మీ ప్రభుత్వం ఉన్నప్పుడే ఎందుకు బయట పెట్టలేకపోయారు ఎందుకని అని ప్రశ్నించారు. గత మీ వైసీపీ ప్రభుత్వం 154 సీట్లతోటి రాష్ట్రంలో అధికారం రాష్ట్ర ప్రజలు కట్టబెడితే అభివృద్ధి లేక అరాచక పాలనను చూసి ప్రజలు తట్టుకోలేక 2024 ఎన్నికల్లో 11 సీట్లు కీ పరిమితం చేశారంటే రాష్ట్రంలో పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలి ఐదు సంవత్సరాలలో మీరు చేయలేని పాలన ను కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరంలో ప్రజా సుపరిపాలన చేస్తుంటే చూసి ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని దీన్ని మేము తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల సమావేశంలో మండల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు దండమూడి రాంబాబు,నలజాల శ్రీకాంత్, కణితి మధు, పెనుబల్లి వెంకటేష్, ఏలూరివెంకన్న, పాల్గొన్నారు.

## ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత





**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రహదారి ప్రమాదంలో మృతి చెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే బండారు చొరవతో, దాతల సహకారంతో రూ. 16.5 లక్షలు వారి వారి కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలో ఎస్సై అశోక్ కుటుంబానికి రూ. 12 లక్షలు, అలమూరులో కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ. 4.5 లక్షలు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో జిల్లా డిఎస్పి సుంకర మురళీమోహన్, సీఐ సిహెచ్.విద్యా సాగర్, ఎస్సై జి.నరేష్, మండల అధ్యక్షులు ఈదాల సత్తిబాబు, రామాంజుల శేషగిరి రావు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, సాలి సత్యనారాయణ, నల్లి చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## కానూరు ఎస్సీ బాయ్స్ హాస్టల్ బీసీ గర్ల్స్ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో పద్మజ

**– హాజరైన ఎంపీపీ కార్చెర్ల, సర్పంచ్ భావన మధు పూర్ణచందు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరియు బిసి గర్ల్స్ హాస్టల్ ను పెరవలి ఎంపీడీవో కే యు ఆర్ పద్మజ జూలై 16వ తేదీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లో హాజరు ఎంతమంది ఉన్నారు వసతులు ఎలా ఉన్నాయి కిచెన్లో పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశుద్ధంగా ఉన్నాయి లేదా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు యూనిఫాం పుస్తకాలు, షూస్ ,బ్యాగ్ అందరికీ అందినాయ లేదా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని శానిటేషన్ చేయించమని సర్పంచ్ మధుపూర్ణ చందు కి చెప్పారు.

ఈనెల 18వ తారీఖున హాస్టల్స్ పరిశుభ్రం చేయించాల్సిన స్పెషల్ డ్రైవ్ ఉందని అందుకు అనుగుణంగా పనిచేయమని చేయించమని కోరారు. ఈ కార్యక్రమంలో కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కే హేమరాజు, నడిపల్లి సర్పంచ్ బీర సత్యవేణి రాజ్, వార్డెన్ వినోదరావు, పంచాయతీ కార్యదర్శి టి .రాంబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిని

# విమర్శించే స్థాయి నీకు లేదు

**– పాటి చలపతి, బాచినేని శ్రీకాంత్, పాటి సంపత్ కుమార్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ను విమర్శించే స్థాయి నీకు లేదు అని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పై ఎటపాక టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి, ఐ టీడీపీ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్, తెలుగు యువత జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సాక్షి మీడియాలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నీ విమర్శించడం జరిగింది. ఆ వ్యాఖ్యలకు కౌంటర్ గా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో మండల టీడీపీ నాయకులు బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి రావు, ఐ టీడీపీ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్, తెలుగు యువత జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం మిరియాల ఎమ్మెల్యే శిరీష దేవి,తెలుగు యువత నాయకులు మఠం భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సాహించేది లేదు అని వారు హెచ్చరించారు. వైసీపీ అధికారంలో వున్నప్పుడు నియోజకవర్గంలో అభివృద్ధి శున్యం అని, కనీసం రోడ్లపై తట్ట మట్టి కూడా పోయలేదు అలాంటి మీరు శిరీష గురించి మాట్లాడే హక్కు మీకు లేదు అని వారు అన్నారు.

పైగా దళిత డ్రైవర్ ను చంపి డోర్ డిలీవర్ చేసిన ఘనత మీదే అని,మీ చరిత్ర రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుసు అని, నియోజకవర్గాని అభివృద్ధి చేయడం చేత కాదు కానీ మీకు అభివృద్ధి చేసే వారిని విమర్శించడం బాగా తెలుసు అని వారు అన్నారు. మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందు వుంది అని వారు ఈ సందర్బంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుస్తుంది అని వారు అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి చేసే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని,ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తే మీకు నియోజకవర్గం ప్రజలే బుద్ది చెప్తారు అని ఈ సందర్బంగా హెచ్చరించారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దంపతులపై వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

**– సీనియర్ టిడిపి నాయకులు ఎం.డి జహంగీర్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆమె భర్త మఠం విజయ భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని చింతూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు ఏం.డి జహంగీర్ మండిపడ్డారు. బుధ వారం చింతూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై మా ఎమ్మెల్యే శిరీష దేవి మఠం విజయభాస్కర్లు శ్రమిస్తున్నారనీ చిన్న సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి వాటిని పరిష్కారం చేయటంతో పాటు తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతానికి భిన్నంగా రంపచోడవరం ప్రజల సౌకర్యార్థం తమ సొంత వాహనాన్ని అంబులెన్సా మార్చిన ఘనత ఎమ్మెల్యే శిరీష దేవికి ఆమె భర్త మఠం విజయభాస్కర్ కు దక్కుతుందని అన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైసిపికి మాత్రమే దక్కుతుందని ఆయన విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గతంలో గోతుల మయంగా ఉన్న రోడ్లను ఏడాది కాలంలోనే మరమ్మతులు చేశారని అనేక గ్రామాలకు రహదారులు మంజూరి అయినాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే శిరీష దేవి జీతం డబ్బులతో అనేక పి. హెచ్.సి లకు ఇన్వర్టర్ లను అందించి చరిత్ర సృష్టించారని గతంలో రంపచోడవరం నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దిక్కు లేదని ఇప్పుడు ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీ స్పీకర్ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకొని రంప చోడవరం నియోజకవర్గ సమస్య లపై సుదీర్ఘంగా మాట్లాడిన విషయం సుదీర్ఘంగా చర్చించిన విషయం అనేక టీవీ ఛానల్‌లో పత్రికల్లో వచ్చింది చదవలేదా మీకు తెలియదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి బుద్ధి తెచ్చుకొని కూటమి ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బోక్కిలి రాంబాబు, కుంజ సీతారామయ్య సోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.